## రెడ్డి సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడిగా మనోహర్‌రెడ్డి

జాతీయ రెడ్డి సంక్షేమ సంఘం ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ఉపాధ్యక్షుడిగా సైకం మనోహర్ రెడ్డి నియమితులయ్యారు.ఈ మేరకు రెడ్డి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు కరుణాకర్ రెడ్డి ఆయనకు నియామక పత్రాలు అందజేశారు. అనంతరం మనోహర్ రెడ్డి మాట్లాడుతూ.. రెడ్డి సామాజిక వర్గ సమస్యల పరిష్కారం కోసం కృషి చేయనున్నట్లు తెలిపారు.రెడ్డి సామాజిక వర్గంలో పేదల సమస్యల పరిష్కారం కోసం, విద్యా ఉద్యోగ రంగాలలో తగిన ప్రాధాన్యత కలిగేలా తోడ్పాటు అందిస్తానన్నారు.

– ముషీరాబాద్, మే 31

## చెరువుల సుందరీకరణకు ప్రత్యేక చర్యలు

బొల్లారం, మే 31: చెరువుల సుందరీకరణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే శ్రీగణేశ్ చెప్పారు. శనివారం కంటోన్మెంట్ బోయిన్‌పల్లిలోని రామన్నకుంట చెరువును హెచ్ఎండీఏ, ఇరిగేషన్ శాఖ అధికారులు, ఎమ్మెల్యే శ్రీగణేశ్ కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కంటోన్మెంట్‌లోని బోయిన్‌పల్లి రామన్నకుంట, తిరుమలగిరి చెరువుల సుందరీకరణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సుందరీకరణతోపాటు ప్రజలకు సౌకర్య వంతంగా ఉండేందుకు వ్యాయామ పరికరాలు, పిల్లలకు ఆట పరికరాలు, వాకింగ్ ట్రాక్‌లు, ఓపెన్ జిమ్ ఏర్పాటు చేస్తే యువతకు ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. సుందరీకరణ పనులు చేపట్టేందుకు అధికారులు కార్యాచరణ రూపొందించాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్ఎండీఏ, ఇరిగేషన్ శాఖ అధికారులు, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎంసీ చైర్మన్‌ను కలిసిన జూనియర్ డాక్టర్లు



ఎన్ఎంసీ చైర్మన్ డాక్టర్ గంగాధర్‌ను కలిసిన జూడా రాష్ట్ర అధ్యక్షుడు ఐజాక్ న్యూటన్, ప్రధాన కార్యదర్శి అజయ్‌కుమార్ గౌడ్

బన్సీలాల్ పేట్, మే 31: నేషనల్ మెడికల్ కమిషన్ చైర్మన్ డాక్టర్ బి. ఎన్. గంగాధర్‌ను తెలంగాణ జూనియర్ డాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఐజాక్ న్యూటన్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ అజయ్‌కుమార్ గౌడ్ కలిశారు. ఈ సందర్భంగా జూనియర్ డాక్టర్లు ఎదుర్కొంటున్న పలు సమస్యలను వారు ఆయనకు వివరించారు. పీజీ వైద్యులు నిరంతర డ్యూటీల కారణంగా మానసిక ఒత్తిడికి గురవుతున్నారని, అది వారి ఆరోగ్యంపై ప్రభావం చూపిస్తున్నదన్నారు. నేషనల్ మెడికల్ కమిషన్ ప్రతి 3 నెలలకు ఒకసారి జూనియర్ డాక్టర్లతో సమావేశం ఏర్పాటు చేయాలని, తద్వారా అనేక సమస్యలకు పరిష్కార మార్గం లభిస్తుందన్నారు. ప్రైవేట్ మెడికల్ కాలేజీలలో జూనియర్ డాక్టర్ల స్టైఫండ్ విషయంలో నెలకొన్న అసమానతలు, స్టైఫండ్ విడుదలలో జాప్యం లాంటి సమస్యల పరిష్కారానికి కూడా ఎన్ఎంసీ ప్రత్యేక చొరవ చూపాలని కోరామని వారు తెలిపారు.

## ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య

ముషీరాబాద్, మే 31: ఆర్థిక ఇబ్బందులతో ఓ వ్యక్తి దుకాణంలో ఆత్మహత్య చేసుకున్న సంఘటన పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం పాతబస్తీ హుసేనియాలం ప్రాంతానికి చెందిన సంతోష్‌కుమార్ (42) రాంనగర్‌లో బట్టల షాప్ నిర్వహిస్తున్నాడు. అతడికి భార్య, పిల్లలు ఉన్నారు. కాగా, ఇటీవల ఆర్థిక ఇబ్బందులకు గురైన సంతోష్‌కుమార్ దుకాణంలోనే ఫ్యాన్ ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. ముషీరాబాద్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# సెట్విన్ కార్యకలాపాల విస్తరణకు ఏర్పాట్లు

**ఎమ్మెల్యే పద్మారావు గౌడ్**

సీతాఫల్ మండి సెట్విన్ కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ తదితరులు

సికింద్రాబాద్, మే 31: సికింద్రాబాద్ లోని సెట్విన్ కేంద్రం కార్యకలాపాలను విస్తరించేందుకు ఏర్పాట్లు జరుపుతున్నామని సికింద్రాబాద్ ఎమ్మెల్యే తీగుల్ల పద్మారావు గౌడ్ తెలిపారు. సీతాఫల్ మండిలోని సెట్విన్ కేంద్రంలో నిర్మిస్తున్న కొత్త భవనాల నిర్మాణ పనులను పద్మారావు గౌడ్ శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కొత్తగా చేపట్టిన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గత దశాబ్ద కాలంలో సెట్విన్ ద్వారా వివిధ ప్రాంతాలకు చెందిన పేద, మధ్య తరగతుల విద్యార్థులకు శిక్షణను కల్పించి ఉపాధిని ఏర్పర్చామని, మరిన్ని కొత్త కోర్సులను ప్రారంభించేందుకు వీలుగా అదనంగా వసతిని కల్పించేందుకు భవనాలను నిర్మిస్తున్నామని ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ తెలిపారు. నిర్మాణ పనుల్లో నాణ్యతను పాటించాలని, వివిధ కోర్సుల నిర్వహణకు వీలుగా భవన సముదాయాన్ని నిర్మించాలని పద్మారావు గౌడ్ సూచించారు. కొత్తగా మరో రెండు అంతస్తులను సెట్విన్ కార్యకలాపాలకే కేటాయించనున్నట్లు తెలిపారు. సీతాఫల్‌మండి సెట్విన్ సెంటర్ ఇంచార్జ్ అనిత, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పొగాకు బాలల భవితకు ముప్పు

**డాక్టర్ హిప్నో పద్మాకమలాకర్**

చిన్నారులకు బహుమతులు అందజేస్తున్న డాక్టర్ హిప్నోపద్మాకమలాకర్, లయన్ జయశ్రీ

కవాడిగూడ, మే 31:పొగాకుతో బాలల భవితకు ముప్పు ఏర్పడుతుందని ప్రొగ్రెసివ్ సైకాలజిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షురాలు డాక్టర్ ఇప్నోపద్మాకమలాకర్ అన్నారు. ప్రపంచ పొగాకు రహిత దినోత్సవం సందర్భంగా డాక్టర్ హిప్నోకమలాకర్స్ మైండ్ అండ్ పర్సనాలిటీ కేర్, నవభారత లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రామకృష్ణమఠంలోని బాలల సేవా విభాగంలో నిర్వహించిన డ్రాయింగ్ వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు శనివారం బహుమతులు అందజేశారు. డాక్టర్ హిప్నోపద్మాకమలాకర్ మాట్లాడుతూ.. చిన్నవయస్సులోనే పిల్లలు పొగాకుకు అలవాటుపడి తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో లయన్ జయశ్రీ, కృష్ణవేణి, జ్యోతిరాజా, బాలల సేవా విభాగం హెడ్ హారతి, సీనియర్ అడ్వకేట్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## కొండా లక్ష్మణ్‌బాపూజీని తెలంగాణ జాతిపితగా ప్రకటించాలి

పోస్టర్ ఆవిష్కరిస్తున్న బొమ్మ నరేందర్ తదితరులు

సికింద్రాబాద్ : కొండా లక్ష్మణ్‌బాపూజీని తెలంగాణ జాతిపితగా ప్రకటించాలని పద్మశాలీ సంఘం వారాసిగూడ అధ్యక్షుడు బొమ్మ నరేందర్ డిమాండ్ చేశారు. పద్మశాలీ సంఘం వారాసిగూడలోని కార్యాలయంలో శనివారం నిర్వహించిన పోస్టర్ ఆవిష్కరణ లో ఆయన పాల్గొని మాట్లాడారు. బొమ్మ నరేందర్ ఆధ్వర్యంలో కొండాలక్ష్మణ్ బాపూ జీ ఫెడరేషన్ వ్యవస్థాపకుడు రాపోలు జ్ఞానేశ్వర్ నేతృత్వంలో ట్యాంక్‌బండ్‌పై ఉన్న జలదృశ్యం వద్దగల కొండా లక్ష్మణ్‌బాపూజీ విగ్రహం వద్ద తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని జూన్ 2వ తేదీన ఉదయం 11 గంటలకు నిర్వహించినున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా కొండా లక్ష్మణ్‌బాపూజీని తెలంగాణ జాతిపితగా ప్రకటించాలని రాష్ట్ర ప్రభుతానికి ఆయన విజ్ఞప్తి చేశారు. 1952 నుంచి 1978 వరకు ఐదుసార్లు ఎమ్మెల్యేగా పని చేశారని, తొలిదశ ఉద్యమం సమయంలో 1969లో మంత్రి పదవికి రాజీనామా చేసి తెలంగాణ సాధించేవరకు మళ్లీ ఎమ్మెల్యేగా పోటీ చేయనని శపథం చేసిన మహోన్నత వ్యక్తి బాపూజీ అని కొనియాడారు. తెలంగాణ కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప వ్యక్తి అని తెలిపారు. బొమ్మ అశోక్‌కోషాధికారి జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి మూడు నెలల రేషన్ పంపిణీ

జంట నగరాల ప్రధాన రేషనింగ్ అధికారి కార్యాలయం

- దుకాణాలలో అందుబాటులో సరుకులు
- డీలర్లు అక్రమాలకు పాల్పడితే చర్యలు
- జూన్ 30వరకు సరుకుల పంపిణీ
- జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి రమేశ్

అబిడ్స్, మే 31: రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ఆహార భద్రత కార్డుదారులకు మూడు నెలల రేషన్ సరుకులను జూన్ మాసంలో పంపిణీ చేయాలని ఇచ్చిన ఆదేశాల మేరకు ఒకటవ తేదీ నుంచి సరుకులను పంపిణీ చేసేందుకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం జంట నగరాలలో జూన్, జూలై, ఆగస్టు మాసాలకు సంబంధించిన రేషన్ బి య్యం, గోధుమలు, పంచదార జూన్ మాసంలోనే పం పిణీ చేసేందుకు ఏర్పాట్లు చేశారు. ఇందులో భాగంగా సరుకుల కోటాను అధికారులు రేషన్ దుకాణాలకు తరలించారు. నగరంలోని వివిధ గోడౌన్‌లో ఉన్న సరుకులను జంట నగరాలలోని 653 రేషన్ దుకాణాలకు సరుకులను తరలించారు. మూడు నెలలకు సంబంధించిన 45 వేల 259.677 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం, ఆరు లక్షల 47 వేల 282 ఆహార భద్రత కార్డుదారుల లోని 24,24,824 సభ్యులకు సరుకులను సరఫరా చేసేలా ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ఆదివారం నుంచి ప్రారంభమయ్యే ఈ సరుకుల పంపిణీ కార్యక్రమాన్ని జూన్ 30వ తేదీ వరకు కొనసాగించేందుకుగాను అధికారులు రేషన్ డీలర్లకు ఆదేశా లు జారీ చేశారు.

**పంపిణీలో అవకతవకలు జరగకుండా ప్రత్యేక శ్రద్ధ..**

సరుకుల పంపిణీలో ఎలాంటి అవకతవకలు చోటు చేసుకోకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. కార్డుదారులు సరుకులను ఇతరులకు అమ్మినా.. అమ్మితే ఎవరైనా కొనుగోలు చేసినా.. చట్టరీత్యా నేరమని అటువంటి వారి రేషన్ కార్డును రద్దు చేయడంతో పాటు చట్టం ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని జంట నగరాల జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి ఏ రమేష్ హెచ్చరించారు. సరుకుల పంపిణీ పారదర్శకంగా ఉండేందుకుగాను అవసరమైన అన్ని ఏర్పాట్లు చేపట్టినట్లు వివరించారు.

అదేవిధంగా నగరంలోని అత్యధిక రేషన్ దుకాణాలలో నెలకు సరిపడా సరుకులను నిలువ చేసుకునే అవకాశం ఉన్నటువంటి దుకాణదారులు జూన్ మాసం కోసం అదనపు షట్టర్లలో స్టాక్ నిలువ చేసుకునేందుకు అధికారులు అనుమతించారు.

**అందుబాటులోకి సరుకుల నిల్వలు..**

జంట నగరాలలోని ఆహార భద్రత కార్డుదారులకు మూడు నెలల సరుకుల పంపిణీకు గాను అధికారులు సరుకులను దుకాణాలకు తరలించారు. ఆయా కోటాలను రేషన్ దుకాణదారులు జూన్, జూలై, ఆగస్టు మూడు నెలల సరుకులను ఆదివారం నుంచి పంపిణీ ప్రారంభించనుండగా శనివారం నాటికి సరుకులను చేర వేశారు. ఈ విషయమై ఇప్పటికే అధికారులు సర్కిల్లో వారిగా రేషన్ దుకాణదారులతో సమీక్ష సమావేశం నిర్వహించి సరుకుల పంపిణీలో డీలర్లకు ఎదురయ్యే సాధక బాధకాలను తెలుసుకొని వారికి పలు సూచనలు సలహాలు చేశారు.

**సరుకుల పంపిణీ సజావుగా సాగేలా చర్యలు**

మూడు నెలల రేషన్ సరుకులను కార్డుదారులకు పంపిణీ సజావుగా సాగేందుకు అ వసరమై న అన్ని ఏర్పాట్లు చేపట్టాం. జంట నగరాలలోని తొ మ్మిది సర్కిల్ కార్యాలయాల పరిధిలో ఉన్న ప్రతి సభ్యునికి ఆరు కిలోల బియ్యం చొప్పున మూడు నెలలకు 18 కిలోల సన్నబియ్యాన్ని ఉచితంగా పంపిణీ చేస్తారు. అదే విధంగా ప్రతి కార్డుకు 5 కిలోల గోధుమలు మూడు నెలలకు 15కిలోలు పంపిణీ చేస్తారు. అంత్యోదయ కార్డుదారులకు నెలకు 35 కిలోల చొప్పున మూడు నెలలకు మొత్తం 105 కిలోల బియ్యం, అన్నపూర్ణ కారుదారులకు 10 కిలోల చొప్పున మూడు నెలలకు 30 కిలోల బియ్యాన్ని పంపిణీ చేస్తారు. ఆదివారం నుంచి 30వ తేదీ వర కు ఈ సరుకుల పంపిణీ జరుగుతుంది. కార్డుదారులు ఏ రేషన్ షాపులోనైనా రేషన్ పొందడానికి వీలుంటుంది. – ఏ రమేశ్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి

## అడ్డగుట్ట ఆరోగ్య కేంద్రాన్ని కూల్చొద్దు

అడ్డగుట్ట ఆరోగ్య కేంద్రం ముందు నిరసన తెలుపుతున్న సీపీఎం నాయకులు

అడ్డగుట్ట, మే 31: అడ్డగుట్ట ఆరోగ్య కేంద్రాన్ని కూల్చోద్దని సీపీఎం పార్టీ సికింద్రాబాద్ నాయకులు అజయ్‌బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 50 పడకల ఆసుపత్రి నిర్మాణం నిమిత్తం ప్రతిపాదిత స్థలాన్ని వదిలి ప్రస్తుతం అడ్డగుట్ట ప్రజలకు వైద్య సేవలను అందిస్తున్న ఆరోగ్య కేంద్రం స్థానంలో నిర్మిస్తామనడం సరైన నిర్ణయం కాదని డిమాండ్ చేస్తూ శనివారం సీపీఎం నాయకులు ఆరోగ్య కేంద్రం ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అజయ్ బాబు మాట్లాడుతూ.. గతంలో పలుమార్లు 50 పడకల ఆసుపత్రి ప్రతిపాదిత స్థలంలో ఆసుపత్రి నిర్మాణానికై శంకుస్థాపన చేశారని, ఇప్పుడు కొత్తగా ఆరోగ్య సేవలను అందిస్తున్న ఆసుపత్రిని కూల్చి నూతనంగా నిర్మిస్తామని అనడం విడ్డూరంగా ఉందని తెలిపారు. పాలకుల నిర్లక్ష్యం వల్ల 50 పడకల ఆసుపత్రి ప్రతిపాదిత స్థలం కబ్జాకు గురయ్యే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు మల్లేశ్, శారద పాల్గొన్నారు.

## త్వరలో ఆసియా కప్ క్రికెట్ పోటీలు

సమావేశంలో మాట్లాడుతున్న వల్లభనేని ప్రసాద్, చిరంజీవి

ముషీరాబాద్, మే 31: బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ డెఫ్(టీఎస్ సీఏడీ) ఎగ్జిక్యూటివ్ బాడీ సమావేశం జరిగింది. ఆ సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు వల్లభనేని ప్రసాద్, కార్యదర్శి టి.చిరంజీవి మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో రాష్ట్రస్థాయి, జాతీయస్థాయి ఆసియా కప్ క్రికెట్ త్వరలో నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం రాష్ట్ర కమిటీని ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షుడిగా టీ.చిరంజీవి, ప్రధాన కార్యదర్శిగా వల్లభనేని ప్రసాద్, ఉపాధ్యక్షుడిగా విజయప్రకాశ్, జాయింట్ సెక్రటరీగా షకీల్, ట్రెజరర్‌గా ఇమ్రాన్‌తోపాటు కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో డీఎస్‌డీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కాటమొని వెంకటేశ్ గౌడ్, నేషనల్ ఇనిస్టిట్యూట్ అధినేత చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమాల్లో కమ్యూనిస్టుల పాత్ర కీలకం

సభలో మాట్లాడుతున్న సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు బీవీ.రాఘవులు

ముషీరాబాద్, మే 31: స్వాతంత్ర్య ఉద్యమం నుంచి నేటి ఉద్యమాల వరకు కమ్యూనిస్టుల పాత్ర కీలకమైందని సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు బి.వి.రాఘవులు అన్నారు. సమాజంలో వస్తున్న మార్పులతో నేటి యువత ప్రజా ఉద్యమాలకు శ్రీకారం చుట్టాలని పిలుపునిచ్చారు. శనివారం బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సీపీఎం రాష్ట్ర నేత, సుందరయ్య విజ్ఞాన కేంద్రం మేనేజింగ్ కమిటీ సభ్యుడు రఘుపాల్ సంస్కరణ సభ జరిగింది.బీవీ రాఘవులు మాట్లాడుతూ.. సాంకేతిక విప్లవం అభివృద్ధి చెందుతున్నప్పటికీ నేటి పరిస్థితుల్లో సోషల్ మీడియా ఇతరత్రా సాధనాల ద్వారా ఉద్యమాల్లో భాగస్వామ్యం కావచ్చునని తెలిపారు. ఆపరేషన్ కగారు పేరిట మావోయిస్టులను అణిచివేస్తామంటూ అమాయక గిరిజనులను హతమారుస్తున్నారని ఆరోపించారు. రఘుపాల్ ఎన్నో రకాల ఒత్తిడిలను ఎదుర్కొని ప్రజా ఉద్యమాల్లో చురుకైన పాత్ర పోషించారన్నారు. వినయ్ కుమార్, వీరయ్య, సాయిబాబు, డిజి నర్సింగ్‌రావు, ఎం.శ్రీనివాస్,పాలడుగు భాస్కర్, టి.సాగర్, భారతి, సుప్రియ తదితరులు పాల్గొన్నారు.

## మాలలకు రెండు మంత్రి పదవులు ఇవ్వాలి

**మాల స్టూడెంట్ జేఏసీ చైర్మన్ మాదాస్ రాహుల్ డిమాండ్**

కేబినెట్ విస్తరణలో మాలలకు ప్రాధాన్యం కల్పించి రెండు మంత్రి పదవులు ఇవ్వాలని ఓయూ ఆర్ట్స్ కాలేజ్‌లో ముందు నిరసన తెలుపుతున్న మాల స్టూడెంట్ జేఏసీ నేతలు

సికింద్రాబాద్, మే 31: తెలంగాణ రాష్ట్రంలో రాబోవు కేబినెట్ విస్తరణలో మాలలకు ప్రాధాన్యం కల్పించి రెండు మంత్రి పదవులు ఇవ్వాలని మాలస్టూడెంట్ జేఏసీ చైర్మన్ మాదాస్ రాహుల్ డిమాండ్ చేశారు. ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ వేదికగా మాల స్టూడెంట్ జేఏసీ ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. మాల స్టూడెంట్ జేఏసీ చైర్మన్ మాదాస్ రాహుల్ మాట్లాడుతూ.. మాదిగ సామాజిక వర్గానికి చెందిన దామోదర రాజనరసింహను మాదిగ కాదని చెబుతూ తనకు మెరిట్ బేస్‌లో మంత్రి పదవి వచ్చిందని అంటూ, భట్టి విక్రమార్కుని చూపెడుతూ మాల సామాజిక వర్గంలో మంత్రి పదవులు ఎక్కువ ఉన్నాయని అనడం మంచిది కాదని తెలిపారు. భట్టి కూడా మెరిట్ ద్వారానే మంత్రి పదవి లభించిందని తెలియజేస్తున్నామన్నారు. రేవంత్‌రెడ్డి మంత్రి పదవులకు ఏమైనా ఎంట్రన్స్ టెస్ట్ పెట్టాడా? తెలియడం లేదన్నారు. త్వరితగతిన దోస్త్ ద్వారా గాని ఇతర ఏదైనా నోటిఫికేషన్ ద్వారా గాని తెలంగాణ వ్యాప్తంగా ఉన్న 27 సాంఘిక సంక్షేమ గురుకుల మహిళ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్ల ప్రక్రియ త్వరితగతిన ప్రారంభించాలని, లేదంటే పది వేల మంది మహిళ విద్యార్థులకు అన్యాయం జరిగే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నామన్నారు. అడ్మిషన్ల ప్రక్రియ మొదలు పెట్టని సందర్భంలో సెక్రటేరియట్ ముట్టడి చేస్తామని మాల స్టూడెంట్ జేఏసీ హెచ్చరిస్తూ తెలంగాణ మంత్రివర్గంలో మాలలకు ఇక ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో మాల స్టూడెంట్ జేఏసీ ప్రతినిధులు రాకేశ్, రాహుల్ మదునూరే, అంజిబాబు, రమేశ్, దిలీప్,రవి తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

మందులు అందజేస్తున్న నాగశేకర్, నరసింహమూర్తి, శివరామకృష్ణ తదితరులు

కవాడిగూడ, మే 31:ప్రజలు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని భారత్ వికాస్ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు నాగశేఖర్ అన్నారు. జనహిత సేవా ట్రస్ట్, భారత్ వికాస్ పరిషత్, కిమ్స్ ఫౌండేషన్‌ల ఆధ్వర్యంలో శనివారం గాంధీనగర్‌లోని సురభి బాలవిహార్ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని నాగశేఖర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మానవసేవే మాధవ సేవ అని ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం మంచి పరిణామమన్నారు. కిమ్స్ ఆసుపత్రి సిబ్బంది శిబిరంలో 150 మందికి బీపీ, షుగర్, పరీక్షలు నిర్వహించారు. రక్తంలో హిమోగ్లోబిన్ శాతం పరీక్షించి రక్తహీనత ఉన్నవారికి మందులు పంపిణీ చేయడంతోపాటు ఆరోగ్య సలహాలను అందజేశారు. ఈ శిబిరంలో జనహిత సేవా ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నరసింహమూర్తి, కోఆర్డినేటర్ నర్సింగ్ రావు, భారత్ వికాస్ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివరామకృష్ణ, గౌరీశంకర్, మాధవి, సుజాత, నీల, బాలభారతి, కిమ్స్ ఫౌండేషన్ కోఆర్డినేటర్ విక్రమ్, నాయకులు రాజశేఖర్‌రెడ్డి, రాజు, నవీన్, శ్రీకాంత్, మహేశ్, కిరణ్, సెల్వరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## శిథిలావస్థ ఇండ్లకు మరమ్మతులు చేసుకోవాలి

**నోటీసులు జారీచేసిన జీహెచ్ఎంసీ టౌన్‌ప్లానింగ్ అధికారులు**

బస్తీవాసులతో మాట్లాడుతున్న కార్పొరేటర, అధికారులు

కవాడిగూడ, మే 31:కవాడిగూడ డివిజన్ పరిధిలోని బీమామైదాన్ వాంబే కాలనీలో శిథిలావస్థకు చేరుకున్న ఇండ్లకు మరమ్మతులు చేసుకోవాలని, లేదంటే ఇండ్లను ఖాళీచేయాలని నోటీసులు జారీ చేసేందుకు వచ్చిన జీహెచ్ఎంసీ అధికారులను, అక్కడికి వచ్చిన స్థానిక కార్పొరేటర్ రచనశ్రీని బస్తీ మహిళలు అడ్డుకున్నారు. మాకు ఎవరిపైనా నమ్మకంలేదని, అధికారులు, ప్రజాప్రతినిధులు చెప్పిన మాటలు నమ్మి నోటీసులకు స్పందించి ఇండ్లను ఖాళీ చేసే ప్రసక్తే లేదని స్థానిక మహిళలు తేల్చి చెప్పారు. జీహెచ్ఎంసీ, టౌన్‌ప్లానింగ్ అధికారుల నిర్లక్ష్య కారణంగానే నిర్మించిన 18 ఏండ్లకే ఇండ్లు శిథిలావస్థకు చేరుకున్నాయన్నారు. వెంటనే నిధులు కేటాయించి తమ ఇండ్లకు మరమ్మతులు చేపట్టాలని బస్తీవాసులు విజ్ఞప్తి చేశారు. జీహెచ్ఎంసీ కమిషనర్ ఆదేశాల మేరకు రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని వాంబే ఇండ్లతోపాటు ఇతర బస్తీల్లో జీహెచ్ఎంసీ సిబ్బంది శనివారం నోటీసులు అందజేశారు. దీంతో బస్తీవాసులు, మహిళలు, అధికారులు మౌనిక, హర్షిత, సిబ్బంది జగన్, అనిల్‌తోపాటు అక్కడికి వచ్చిన కవాడిగూడ కార్పొరేటర్ రచనశ్రీలను చుట్టుముట్టారు. ఎన్నో ఏండ్లుగా ఇక్కడే ఉంటూ పనిచేసుకుని జీవనం సాగిస్తున్నామని, ఇండ్లు శిథిలావస్థకు చేరుకున్నాయని, ఉన్న ఫలంగా ఖాళీ చేసి వెళ్లమంటే ఎలా అని వారు ప్రశ్నించారు. అవసరమైతే ఇక్కడే చస్తాం.. కానీ ఇండ్లు మాత్రం ఖాళీ చేసేదే లేదన్నారు. వెంటనే ఖాళీ చేయాలని మీకు ఇచ్చిన నోటీసుల్లో లేదని వెంటనే మరమ్మతులు చేసుకోవాలని లేనట్లయితే ఇండ్లను ఖాళీ చేయాలని ఉందని అధికారులు, కార్పొరేటర్ వివరించడంతో బస్తీవాసులు, స్థానిక మహిళలు శాంతించారు.

## నకిలీ యూనివర్సిటీలపై చర్యలు తీసుకోవాలి

సమావేశంలోమాట్లాడుతున్న నాగరాజు

ముషీరాబాద్, మే 31: రాష్ట్రంలో ఇంజినీరింగ్ కాలేజీల పేరుతో నకిలీ బీటెక్ యూనివర్సిటీలు ఏర్పాటు చేసి, రూ.లక్షలు తీసుకుని తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి.నాగరాజు ఆరోపించారు. నకిలీ యూనివర్సిటీలపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం ఆయన మాట్లాడుతూ..రాష్ట్రంలో నెక్ట్స్‌వేవ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్ టెక్నాలజీ(ఎన్ఐఏటీ), నానక్‌రామ్‌గూడ, లిఫ్ స్టార్ట్ స్కూల్ ఆఫ్ టెక్నాలజీ పేరుతో ఫైనాన్స్ డిస్ట్రిక్ట్‌లో ప్రైవేటు అపార్ట్మెంట్స్ తీసుకుని ఐఐటీలో, ఎన్ఐటీలలో అడ్మిషన్లు రాకపోయినా అదే స్థాయిలో సీఎస్ఈ, సైబర్ సెక్యూరిటీ కోర్సుల పేరుతో అడ్మిషన్లు తీసుకుంటున్నారని ఆరోపించారు. ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు అశోక్ రెడ్డి, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు లెనిన్ గువేరా, హైదరాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు నాగేందర్, స్టాలిన్, జూనుగరి రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ

తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి జాయింట్ చీఫ్ ఎన్విరాన్మెంటల్ సైంటిస్ట్ డాక్టర్ ఎం.సత్యనారాయణరావు శనివారం ఉద్యోగ విరమణ చేశారు. ఈ సందర్భంగా పీసీబీ ఆడి